


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 25 ఆగష్టు 2025 పేజీలు 8


## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**- వీపనగండ్ల - బెక్కెం బీటీ రహదారికి శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి**

**- బొల్లారం ఆరోగ్య ఉపకేంద్రం భవనం ప్రారంభం**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రజలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని రాష్ట్ర అబ్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం వీపనగండ్ల మండల కేంద్రంలో పర్యటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్‌తో కలిసి వీపనగండ్ల మండల కేంద్రం నుంచి బెక్కం గ్రామానికి రూ. 3.90 కోట్లతో నిర్మించనున్న బీటీ రహదారికి మంత్రి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ వీపనగండ్ల మండల కేంద్రం నుంచి బెక్కెం వరకు నిర్మించనున్న బీటీ రహదారిని నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపడమే లక్ష్యమని తెలిపారు. గతంలో తాను పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నియోజిక వర్గం లో రూ. 300 కోట్లతో సిసి రహదారులు, రూ. 600 కోట్లతో బీటీ రహదారులు నిర్మించే అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన సహకారం ఉంటుందని చెప్పారు. మండల పరిధిలో నాలుగు ఎకరాల భూమిలో స్పోర్ట్స్ కోసం స్టేడియాన్ని ఏర్పాటు చేయించేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.







**కుట్టు మిషన్ల పంపిణీ :** నిరుపేద మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి పథకం కింద మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన కుట్టు మిషన్లను 19 మంది మైనారిటీ నిరుపేద మహిళా లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. వాటిని సద్వినియోగం చేసుకొని, ఉపాధి పొందాలని వారికి సూచించారు. మహిళలు ఎటువంటి భయం లేకుండా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ముందుకు రాణించాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ :** వీపనగండ్ల మండల కేంద్రంలో అలివేల, బొల్లారం గ్రామ పరిధిలో మంజుల, రాధా అనే లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు మంత్రి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ప్రభుత్వం నుంచి విడతల వారీగా రూ. 5 లక్షలు మంజూరు చేస్తుందని, ఇందుకోసం ఎవరికీ ఒక రూపాయి కూడా చెల్లించవలసిన అవసరం లేదని మంత్రి లబ్ధిదారులకు సూచించారు. ఇల్లు లేని అత్యంత నిరుపేదలకే ఇందిరమ్మ ఇంటి లబ్ధి చేకూరాలని, అనర్హులకు ఇందిరమ్మ ఇంటి లబ్ధి చేయవద్దని అధికారులకు సూచించారు. అదేవిధంగా నిర్మాణ పనులు ప్రారంభించిన వారికి వెనువెంటనే బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**ఆరోగ్య ఉప కేంద్ర భవనాన్ని ప్రారంభించిన మంత్రి :** బొల్లారం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. అదేవిధంగా బొల్లారం గ్రామంలో జెడ్పి ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ. 5 లక్షలతో చేపట్టిన పనులకు మంత్రి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఇతర మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన మంత్రి సీతక్క



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదివారం టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలసి అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం కల్ములోని పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నట్టువంటి గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని. అమ్రాబాద్ మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేయడం జరిగిందని. పేదల కోసం ఇందిరమ్మ ఇళు మంజూరు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం తదితర పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ గంగాపురం రాజేందర్, అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ కోనేరును అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం

**- సుందరీకరణ పనులను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి**



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాబోయే డిసెంబర్ నెలలో జరగబోయే మక్తల్ పట్టణ శ్రీ పడమటి ఆంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాల వరకు కోనేరును ఎవరూ ఊహించని రీతిలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, భక్తులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డైరీ క్రీడా మత్స శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయ కోనేరు సుందరీ కరణ పనులను ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... పడమటి ఆంజనేయస్వామి కోనేరును గతంలో ఎవరూ పట్టించుకోలేదని, పూర్తిగా అపరిశుభ్రంగా మారిందని, అయితే కోనేరును పూర్తిగా సుందరీకరణ చేసి, తిరుమల, యాదగిరి గుట్ట తరహాలో అత్యద్భుతంగా తీర్చిదిద్ది.. రాబోయే జాతర ఉత్సవాలకు భక్తులు కోనేటిలోనే స్థానమాచరించి స్వామివారిని దర్శించుకునే లాగా చర్యలు చేపడతామని తెలిపారు. పూర్తిగా ఎమ్మెల్యే సొంత నిధులతో

మిగతా 2లో

## ఇందిరమ్మ మోడల్ గృహం ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** హన్వాడ మండలం తహశీల్దార్ ప్రాంగణంలో గృహ నిర్మాణ శాఖ 5 లక్షల వ్యయంతో నిర్మాణం చేసిన ఇందిరమ్మ మోడల్ గృహం కం గృహ నిర్మాణ ఏ .ఈ.కార్యాలయం ను మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు స్వంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ గృహాలను నిర్మాణం చేసేందుకు లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు.నూతన టెక్నాలజీ తో 5 లక్షల వ్యయంతో ఆకర్షణీయంగా మోడల్ హౌజ్ ను నిర్మాణం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ మోడల్ హౌజ్ నిర్మాణం చేసిన గృహ నిర్మాణ పి.డి.,సిబ్బందిని ఎమ్మెల్యే,ప్రజా ప్రతినిధులు అభినందించారు. లబ్ధిదారులు గృహ నిర్మాణ అధికారులు సూచించిన మోడల్ లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకుని ఖర్చు అనవసర వ్యయం తగ్గించుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్ మాట్లాడుతూ 5 లక్షల రూ.ల వ్యయంతో నూతన సాంకేతిక పరిజ్ఞానం తో పిల్లర్ రూఫింగ్ టెక్నాలజీ తో పర్యావరణ హితంగా రూఫ్ నిర్మాణంలో మట్టి కుండల మూత లు ఉపయోగించినట్లు తెలిపారు.మట్టి కుండల మూతలు వాడడం వలన 3 నుండి 5 డిగ్రీలు ఉష్ణోగ్రత తగ్గుతుందని,ఇండ్లు అందంగా నిర్మాణం చేసుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ మోడల్ గృహం ను లబ్ధిదారులు సందర్శించి నిర్మాణం అవగాహన చేసుకోవచ్చని తెలిపారు. మోడల్ హౌజ్ ను చూసి 5 లక్షల వ్యయంతో పిల్లర్ రూఫింగ్ టెక్నాలజీ,ఇంటర్ లాకింగ్ బ్రిక్స్,రాఫ్టర్ టెక్నాలజీ తో నూతన సాంకేకితికత తో 400 గజాల లో ఇంటి నిర్మాణం 5 లక్షల వ్యయంతో ఆకర్షణీయంగా నిర్మాణం చేసుకోవచ్చని తెలిపారు. వచ్చే 10 రోజుల్లో దేవరకద్ర,నవాబ్ పేట,సి. సి.కుంట మండలం లలో శాసన సభ్యులచే మోడల్ గృహం ప్రాంభించటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మోడల్ గృహం ను గృహ నిర్మాణ ఏ.ఈ కార్యాలయం గా ఉపయోగించనున్నట్లు తెలిపారు. ఏ ఈ.కార్యాలయంతో గృహ నిర్మాణ ఏ.ఈ.అందుబాటులో ఉంటారని, ఎం.పి.డి.ఓ,తహశీల్దార్ ల సమన్వయంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఇసుక సరఫరా,ఆన్ లైన్ లో ఎదురయ్యే సమస్యలు కూడా పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, ఎం. పి డి. ఓ యశోద,తహశీల్దార్ కిష్టా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో కరాటే విద్యార్థులకు మాస్టర్ సురేందర్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు మొత్తం విద్యార్థులు 30 మంది పాల్గొనగా 19 మంది విద్యార్థులు బెల్ట్ గ్రేడింగ్ సాధించారు బెల్ట్ గ్రేడింగ్ సాధించిన వారికి ఫిజికల్ డైరెక్టర్ సురేందర్ చేతుల మీదుగా విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేశారు కరాటే విద్యార్థులు స్ప్రింగ్ కటాస్ బ్లాక్ ఎనిమల్ మూమెంట్స్ విన్యాసాలు చేశారు ఎల్లో బెల్ట్ విభాగంలో సాయి, అంజి, గెలుచుకున్నారు ఆరెంజ్ బెల్ట్ విభాగంలో మనిషా, చరణ్, నిత్య, మనోజ్, హుస్సేన్, శ్రావ్య, చైత్ర, వెంకటేష్, మణికంఠ, నిఖిల్, వరుణ్, ధనుష్, బెల్టు, రాగా గ్రీన్ బెల్ట్ విభాగంలో వరుణ్, వెన్నెల, దేవన్స్, శివ, బ్లూ బెల్ట్ విభాగంలో ఆస్మా ,వెన్నెల సాధించారు ఈ సందర్భంగా మాస్టర్ నిఖిల్ యాదవ్ బెల్టులు సాధించిన విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులు చరణ్, వాసు, కురుమూర్తి, తదితరులున్నారు.

## ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు గౌవినోళ్ల మధుసూదన్ రెడ్డి, తండ్రి గౌవినోళ్ల కృష్ణ రెడ్డి ప్రథమ వర్ధంతి సొంత గ్రామం దమగ్నాపూర్ లో ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమం లో మదనాపురం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మదనాపురం మార్కెట్ చైర్మన్ పల్లె పాగా ప్రశాంత్, వడ్డేరాములు, రాజ వర్ధన్ రెడ్డి, హనుమాన్ రావు పాల్గొన్నారు.

## ఆవాజ్ నూతన కమిటీ ఏకగ్రీవం ఎన్నిక

### ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి,జబ్బార్

### నూతన కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ హుస్సేన్






**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రలోని ఆవాజ్ మండల నూతన కమిటీని ఆదివారం ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి,జబ్బార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా అబ్దుల్ ఉసేన్, (జర్నలిస్ట్) ఉపాధ్యక్షులుగా నిజాం,అర్బాబ్,ప్రధాన కార్యదర్శిగా మెయిన్,సహాయ కార్యదర్శులుగా షకీల్,ఉసేన్ బాషా, కోశాధికారిగా నసీరొద్దీన్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ...మైనార్టీల పేదరికం, నిరక్ష్యరాస్యత, నిరుద్యోగం,వెనుకబాటు తనం వంటి సమస్యలతో పాటు లౌకిక,ప్రజాస్వామ్య పరిరక్షణ,రాజ్యాంగ హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా విశాల ప్రాతి పదికన పనిచేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్ అన్నారు.మైనారిటీల హక్కుల కోసం ఆవాజ్ కమిటీ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అతీక్ ఉల్ రహేమాన్, ఎండి ఖాజా, రహమతుల్లా, అప్సర్, ఉమర్, ఇబ్రహీం, మైనుద్దీన్, మజీద్, అఫ్రోజ్, నాజియా కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ డీఎస్సీ లో మెరిసిన తెలంగాణ కోడలు....



**అలంపూర్ మేజర్ న్యూస్:** కల్లూరు మండలంలోని ఉలిందకొండ గ్రామానికి చెందిన మన్సూర్ బాషా-జిలాని బేగం దంపతుల ముగ్గురు పిల్లలు హనీఫ్, హారూన్, హసీనా నిన్న ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ మెరిట్ లిస్ట్ లో ఉపాధ్యాయులుగా సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తల్లిదండ్రులు కష్టపడి చదివించడంతోనే నేడు డీఎస్సీలో సెలెక్ట్ అయినట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదివితే ఫలితం దక్కుతుందని అన్నారు. (హసీన / రియాజ్) మానోపాడు మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన సప్లయర్ సర్దార్ పెద్ద కోడలు. హసీన డీఎస్సీలో ఉద్యోగం సాధించడంతో అమరవాయి గ్రామస్తులు కూడా అభినందనలు తెలిపారు. భర్త రియాజ్, అత్త, మామ మన్సూర బేగం, సర్దార్ అహ్మద్ ల ప్రోత్సాహంతోనే ఏపీ డీఎస్సీ లో ఉద్యోగం సాధించడం జరిగిందని హసీనా తెలిపారు.

## మక్తల్ కోనేరును అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)



సుందరికరణ పనులు చేవడుతున్నామని, ప్రముఖ ఆర్కిటెక్చర్ కల్పన కోనేరు సుందరీ కరణ పనులను పర్యవేక్షిస్తున్నారని అన్నారు.శ్రీ పడమటి ఆంజనేయ స్వామి భక్తులు, పట్టణ వాసులు సైతం కోనేరు సుందరీకరణ పనులలో భాగం కావచ్చుని, ప్రతి ఒక్కరూ తలా చేయి వేసి కోనేరును మరింత సుందరంగా తయారు చేసుకునేందుకు భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆర్కిటెక్చర్ కల్పన మాట్లాడుతూ...రాష్ట్రవ్యాప్తంగా 100కు పైగా కోనేరులను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు తాము భాగస్వామ్యం అవుతున్నామని, అందులో భాగంగా నియోజకవర్గంలోని పలు కోనేరుల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ప్రాణేశా చారి, ఈవో శ్యాం సుందరాచారి, మున్సిపల్ ఏఈ నాగ శివ, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్, కట్టా సురేష్ గుప్తా, గొల్లపల్లి నారాయణ, కావలి తాయప్ప, కావలి ఆంజనేయులు, చంద్రశేఖర్ గౌడ్, హేమ సుందర్, గాయత్రి అనిల్ వల్లంపల్లి లక్ష్మణ్, ఆడేం శ్రీనివాసులు, పూజ శివ, కల్లూరి గోవర్ధన్, బోయ వెంకటేష్, కట్ట వెంకటేష్ ,మందుల నరేందర్, గుడేబల్లూరు నాగరాజ్, కావలి రాజేందర్, మామిళ్ళ ఆంజనేయులు , జి.రవికుమార్ ,కృష్ణ , మహమ్మద్ శలం, నూరుద్దీన్, ఫయాజ్ ,ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సురవరం కు కన్నీటి వీడ్కోలుకు కదలిన సిపిఐ నేతలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సిపిఐ అగ్రనేత మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు ఈరోజు హైదరాబాదులో జరగనున్నాయి. ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికేందుకు వనపర్తి పానగల్ మండలాల ముఖ్య నేతలు హైదరాబాద్ తరలి వెళ్లారు. వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీ రామ్, వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. సిపిఐ దిగ్గజనేత సుధాకర్ రెడ్డి మరణంతోదేశంలోని వామపక్ష పోరాటాలకు నష్టమన్నారు. కర్నూలు పాఠశాల విద్యాభ్యాసం నుంచి 15 ఏళ్ల వయసులో పోరాటం ప్రారంభించి జీవిత చరమాంకం వరకు కొనసాగించారన్నారు. 84 ఏళ్ల వయసు అనారోగ్య స్థితిలోనూ ఎర్రచొక్క ధరించి కమ్యూనిస్టు పార్టీ సభలకు హాజరై సందేశం ఇవ్వడం పార్టీ పట్ల ఆయన నిబద్ధతను అంకితభావాన్ని తెలియజేస్తుందన్నారు. దేశంలో కమ్యూనిస్టుల చీలిక వల్ల ప్రజా వ్యతిరేక మతతత్వ శక్తులు బలపడి పేద వర్గాలకు తీవ్ర నష్టం కలిగించిందనే భావనతో ఐక్యత కోసం తపించారన్నారు. సమ సమాజ స్థాపన, కమ్యూనిస్టుల ఐక్యత ఆయన ఆశయమని సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయటమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి కాగలదన్నారు. ఆయన మరణం దేశంలోని పాలు ప్రధాన పార్టీల నేతలతో పాటు సామాన్య కార్యకర్త ప్రజలను సైతం కదిలించిందన్నారు. ఫలితంగా జిల్లాలో పార్టీ ఉన్న ప్రతి గ్రామంలో, లేని గ్రామాల్లోనూ శనివారం నివాళులు అర్పించారన్నారు. ప్రజలకు కార్యకర్తలకు ఆయన పట్ల గల ప్రేమకు అభిమానానికి నిదర్శనం అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య వనపర్తి జిల్లా గౌరవాధ్యక్షులు మాజీ సర్పంచ్ కళావతమ్మ, జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, మాజీ ఉప సర్పంచ్ కాకం బాలస్వామి పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ,సిపిఐ పాన్గల్ మండల కార్యదర్శి దంగు కురుమయ్య కేతేపల్లి గ్రామ శాఖ కార్యదర్శి చిన్న నారాయణ, తెల్లరాల్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి సహదేవుడు, మాజీ వార్డ్ సభ్యుడు లక్ష్మీనారాయణ, కాకం రాముడు, కురువ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య పరిష్కరించండి సారు... దళిత వాడపై అధికారుల చిన్న చూపు



**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామచంద్రా నగర్ కాలనీ 9వ వార్డులో దళిత వాడ ప్రజలు తీవ్ర నీటి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ గారు మరియు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బోయ రామకృష్ణ కాలనీలో పర్యటించారు. వారు మాట్లాడుతూ గతంలో పలు వార్డుల వారీగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపాలిటీ కమీషనర్ కార్యాలయంలో వినతిపత్ర రూపంలో అందచేశారు. రామచంద్రా నగర్ కాలనీలో దళిత వాడలో ప్రజలు మిషన్ భగీరథ నీళ్ళు సరిగ్గా రావడం లేదని త్రాగడానికి మంచి నీరు లేదని , నిత్యావసరాల కొరకు నీళ్ళు లేవని, మనిషి చనిపోయిన తర్వాత స్నానం చేయడానికి కూడా నీళ్ళు లేవని వాపోతున్నారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని, చూసి చూడనట్టు ప్రవర్తిస్తున్నారని అన్నారు. కొన్ని వార్డులో రోజు నీళ్ళు రావడం కొన్ని వార్డులో ఉదయం సాయంత్రం నీళ్ళు రావడం మా దళిత వాడలో మాత్రం నామమాత్రపు నీళ్ళు కూడా రావడం లేదని అంటున్నారు. దయచేసి మాకు శాశ్వత పరిష్కారం చూపాలని లేదంటే నిరసనలు వ్యక్తం చేస్తామన్నారు. ఈ సందర్భంగా రామచంద్రా నగర్ కాలనీలో త్రాగునీటికి శాశ్వత పరిష్కారం చూపకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కమీషనర్ కార్యాలయం ముందు ప్రజలతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయ నాగరాజు , పట్టణ ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశ్వర్లు , సంజన్న ఉపాధ్యక్షులు మోహన్ యాదవ్ , శేఖర్ ఆచారి , మద్దూరు అశోక్ , కాలనీ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## జీపీ ట్రాక్టర్‌లో డీజిల్ పోసే దిక్కులేదు. -మాజీ ఎంపీటీసీ ఎల్లారెడ్డి



**మాగనూర్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతి పల్లెలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారై చెత్త సేకరణ చేసే పంచాయతీ ట్రాక్టర్ కు డిజిల్ పోసే దిక్కులేదని మాజీ ఎంపీటీసీ ఎల్లారెడ్డి విమర్శించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ లంటూ అబద్ధాల హామీలతో అధికారం చేతబట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 19 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం మంటగలిసిపోయిందన్నారు. పల్లెలు పట్టణాలకు పట్టుకొమ్మలు కాదు నిలువుటద్దములా మిగిలిపోయాయని వాపోయారు. గ్రామాల్లో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి ప్రజా పాలనలో పల్లెలు సమస్యలతో సతమతమవుతున్నాయని విమర్శించారు. నిధులు రాక ,పాలకవర్గాలు లేక గ్రామపంచాయతీలు అభివృద్ధి కుంటపడే పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. దానికి తోడు ప్రత్యేక అధికారుల పాలన తీసుకువచ్చిన వారు గ్రామాల వైపు కన్నెత్తి చూసే నాధుడే కరువైపోయారన్నారు. పరిశుభ్రతే లక్ష్యంగా చిత్త సేకరణ కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లను కొనుగోలు చేసి గ్రామ జనాభాకు అనుగుణంగా ట్రాక్టర్ తో పాటు ట్రక్కు ,టాంకర్ ను సైతం అందించి పచ్చదనం పరిశుభ్రత నిలయంగా గ్రామాలను తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ ప్రభుత్వం అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చిత్త సేకరణ వ్యవస్థ కుప్పకూలిందని గ్రామంలో సమస్యలు తీష్ట వేశాయన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పంచాయతీలకు ట్రాక్టర్ల నిర్వహణ భారంగా మారింది అన్నారు. ఇంత కాలం నెట్టుకొచ్చిన కార్యదర్శులు సైతం చేతులెత్తేయడంతో పాటు గ్రామాల్లో పారిశుద్ధం పడకేసిందన్నారు. మండలంలోని నేరడగం గ్రామంలో దాదాపు 15 రోజుల నుండి చెత్త సేకరణ ట్రాక్టర్ గ్రామపంచాయతీ ముందు దిష్టిబొమ్మల దర్శనమిస్తుందీ. ఇంటింటి చెత్త సేకరణ సైతం లేకపోవడంతో పల్లె జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అసలే వానకాలం సీజనల్ వ్యాధులు బారిన పడతున్నట్లు ప్రజలు గోడు వినిపించగా ఈ విషయంపై కార్యదర్శి తిమ్మప్పను అడగగా ఏమి చేయమంటారు నా చేతుల్లో ఏమీ లేదు ఇప్పటివరకు 7 నుంచి 8 లక్షల అప్పు చేసుకున్నాను డిజిల్ కు కూడా డబ్బులు లేవంటూ సమాధానం ఇస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ కాలం ముగిసిన రెండేళ్లు కావస్తున్న నేటి వరకు ప్రజా ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలనాంటూ గ్రామ పంచాయితీ కార్యదర్శులను అప్పులపాలు చేసి, రాష్ట్ర ప్రజలను తిప్పలు పెట్టి, రాక్షస ఆనందం పొందుతుందని ఆయన మండిపడ్డారు. ఇచ్చిన హామీలు విఫలం కావడంతో జనాల్లోకి వెళ్లక, జనాలు వేసే ప్రశ్నలకు సమాధానంలేక ఎన్నికలంటే కాంగ్రెసోలకు భయం ఏర్పడిందని అందుకే వాయిదాలు వేస్తూ వస్తున్నారని మాజీ ఎంపీటీసీ విమర్శించారు. ఈ ప్రజా పాలనతో ప్రజలంతా అలసిపోయి, విసిగిపోయారన్నారు. అదేవిధంగా ఆరుకాలం కష్టపడి పండిస్తున్న పంటలకు సకాలంలో ఎరువులు, యూరియా అందించకపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రోజులు గుర్తుకు వస్తున్నాయన్ని లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడీ రైతన్నలకు సకాలంలో యూరియా అందించాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం సత్తా చాటుతుందని , ప్రజలంతా కేసిఆర్ ప్రభుత్వాన్ని కోరుతున్నారని జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని మాజీ ఎంపీటీసీ ఎల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి పిఏ జైపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వంశీకృష్ణ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్** :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి గారి తండ్రి నిన్న అకాల మరణం చెందారు. విషయం తెలుసుకొని ఈరోజు వారి స్వగ్రామం అయిన ఉప్పునుంతల మండలం తిరుమలాపూర్ గ్రామానికి వచ్చి వారి చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం జైపాల్ రెడ్డి గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క గారు, స్థానిక శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ గారు, రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి,మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సురవరం స్మృతి ఉద్యమాలకు తీరని లోటు



**లింగాల, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు యోధులు సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటు అని అచ్చంపేట తాలూకా భారత కమ్యూనిస్టు పార్టీ ఇంచార్జ్ పేరుమల్ల గోపాల్ అన్నారు. మండల కేంద్రమైన లింగాల ప్రధాన కూడలిలో ఆదివారం ఆయన చిత్రపటాన్ని పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి పేదల సంక్షేమానికి పాటుపడుతూ అనేక ఉద్యమాలు చేపట్టారని గుర్తు చేశారు. సిపిఐ పార్టీ బలోపేతానికి జాతీయస్థాయిలో విశేషమైన కృషి చేశారని ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఇంచార్జ్, నాయకులు చిన్నదాసు, నల్లగొండ శీను తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గందే రవి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో ఆదివారం దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు అధ్యక్షతన దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. 2025 నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా గందే రవి, 2026 నవరాత్రి ఉత్సవ కమిటీ గా కల్మిచర్ల గోపాల్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలతోపాటు, వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుందామని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను శాలువతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాస శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివాలయం శ్రీనివాస్, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కల్వ మనోహర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బిచాని బాలకృష్ణ ఆర్యవైశ్య మహాసభ నాయకులు తదితరులు ఉన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు. హైదరాబాద్ హిమయత్ నగర్ లో మఖ్దూమ్ భవన్ లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయం వద్ద వారు పుష్పాంజలి ఘటించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు నిబద్ధతతో పనిచేసే నాయకులు కొందరే ఉంటారని అలాంటి నిబద్ధతగల నాయకులలో ఒకడైన సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాధులతో జాగ్రత్త...



డాక్టర్ అనిల్ కుమార్, మెడికల్ ఆఫీసర్, కోడేరు.

**కోడేరు, మేజర్ న్యూస్:** వర్షాకాలంలో వచ్చే జలుబు, దగ్గు సాధారణ జ్వరాలు మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రోజువారి దిన చర్యలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు స్వీయ జాగ్రత్తలు తీసుకుంటే కాలానుగున వ్యాధుల భారీ నుంచి తప్పించుకోవచ్చని వైద్యులు, అధికారులు సూచిస్తున్నారు. వర్షాలకు పెరిగిన తేమ, నీరు నిలిచిపోవడంతో బ్యాక్టీరియా, వైరస్ లకు దోమలకు సరైన సంతాన ఉత్పత్తి ప్రదేశం ఏర్పడుతుంది. సాధారణ రుతుపవన వ్యాధులలో కలరా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా తదితర ప్రమాదకర వ్యాధులు ఉన్నాయి. వీటి నుంచి రక్షణ పొందాలంటే ప్రజలు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికున్ గున్యా వ్యాధులతో ప్రజలు సతమతమవుతుంటారు. ఇలాంటి వ్యాధుల నుంచి రక్షణ పొందాలంటే దోమలు పెరగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు అలాగే ప్రతి ఇంటిలో దోమతెరలు తప్పనిసరిగా వాడాలి. అలాగే టైఫాయిడ్ వర్షాకాలంలో వచ్చే సాధారణ వ్యాధి. ఇది నీటి వల్ల లేదా కలుషితమైన అపరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వల్ల, ఈగల వల్ల వస్తుంది. దీని నుంచి తప్పించుకోవాలంటే పరిశుభ్రమైన వేడి ఆహారం గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ముఖ్యమేనని అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వ్యాధులు దోమలు కుట్టడం ద్వారా వ్యాపిస్తుంది. వీటి నివారణకై పరిసరాల్లో నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ వ్యాధుల వల్ల వ్యక్తి ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా దెబ్బతిని ఆర్థికంగా కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. కాబట్టి ఇట్లాంటి వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి. ఇట్లాంటి వ్యాధుల పట్ల వైద్యుల సలహాలు తీసుకుని సరైన జాగ్రత్తలు పాటిస్తే ఇలాంటి వ్యాధులను నిర్మూలించడం సహజమని వైద్యులు అంటున్నారు. ఎక్కడైనా ఇంటి చుట్టూరా గుంతలుగా ఉండి నీరు నిలువ వున్న ప్రదేశాలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అట్లాంటి ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఆయిల్ బాల్స్ వేయడం లాంటి చర్యలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నాము వర్షాకాలంలో సంభవిస్తున్న అంటువ్యాధులు, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. గ్రామాల్లోని సబ్ సెంటర్ల ద్వారా వర్షాకాలం సీజన్లో సంభవించే ప్రమాదకర వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యాధుల నివారణ చర్యలు చేపడుతున్నాం. అదేవిధంగా వర్షాకాలంలో ప్రజలు కరెంటు స్తంభాలు, విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలి. వర్షాకాలంలో కరెంటు స్తంభాలకు విద్యుత్ సరఫరా అయ్యి విద్యుత్ షాక్ కు గురయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి విద్యుత్ స్తంభాలకు, కరెంట్ వైర్లకు దూరంగా ఉండాలి. అలాగే చిన్నపిల్లలు వర్షపునీటిలో ఆడుకోరాదు. దీంతో విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉంది కాబట్టి పెద్దలు ఇట్టి విషయాలపై జాగ్రత్తలు వహించాలి.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే టీజీఈజేఏసీ లక్ష్యం.

**- జిల్లా చైర్మన్ బావండ్ల వెంకటేష్.**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఉద్యోగుల సమస్యల పరిష్కారమే టిజిఈజేఏసీ లక్ష్యమని జిల్లా చైర్మన్ భావండ్ల వెంకటేష్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని టీఎన్జీవో భవనంలో జిల్లా చైర్మన్ బావండ్ల వెంకటేష్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టిజిఈజెఏసి డివిజన్ చైర్మన్ గా టీఎన్జీవో అధ్యక్షులు ఎన్మన్చర్ల సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రాజేష్ కుమార్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ బావండ్ల వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, సిపిఎస్ ఇతర సమస్యల పై ప్రభుత్వానికి విన్న వించిన పరిష్కరించడం లేదని మండిపడ్డారు, సెప్టెంబర్ 1 నుంచి ఉద్యమ కార్యాచరణలో భాగంగా పబ్లిక్ గార్డెన్ లలిత కళాతోరణంలో సిపిఎస్ రద్దు దిశగా సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కో చైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పై ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీగా కార్యాచరణ మొదలుపెడతామన్నారు, ఈ కార్యక్రమంలో టీఎస్ సి పి ఎస్ ఈ యు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహారావు, కో చైర్మన్లుగా నెహ్రూ ప్రసాద్, జె, బాలరాజు, టీఎస్ యుటిఎఫ్ ఎం, కృష్ణారెడ్డి, రాజేందర్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ జమీల్ అహ్మద్, శ్రీనివాస్, ఎస్ టి యు టి ఎస్ ఆర్ లలిత, టీజీవో యూనియన్, పి రాజేందర్, సిపిఎస్ యాదయ్య, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్, టీఎన్జీవో కార్యదర్శి ప్రమోద్ కుమార్, టీఎన్జీవో ట్రెజరర్ రజనీకాంత్ రెడ్డి, డీసీ మెంబర్లు బండపల్లి రమేష్, రాజేష్ టిజీవో, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, నరేష్, ఖాదర్, తదితరులు ఉన్నారు.

# దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి రిమాండ్

**- ఏడు తులాల బంగారం 70 తులాల వెండి మొబైల్ ఫోన్ స్వాధీనం**

**- గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. - సీఐ అశోక్ రెడ్డి**



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెం గ్రామానికి చెందిన భక్తుల మల్లేష్ అనే వ్యక్తి పెయింటర్ గా పనిచేస్తూ చోరీలకు పాల్పడ్డాడు నిందితుని ఆదివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్టు సిఐ అశోక్ రెడ్డి తెలిపారు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీనివాస్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం పాలెం గ్రామంలో భారతి వెంకటయ్య అనే ఇంట్లో రాత్రిపూట దొంగతనాలు జరిగాయి వెంకటయ్య సెల్ఫోను పోయిందని ఫిర్యాదు చేశాడని ఫిర్యాదు ఆధారంగా బిజినపల్లి ఎస్సై తన టీమ్ు విచారణ చేపట్టి మొబైల్ ఫోన్ ఆధారంగా నిందితుడు మల్లేష్ ను అదుపులోకి తీసుకొని విచారణ చేయడంతో విషయం మొత్తం బయటపడిందని అతడు నుండి ఏడు తులాల బంగారం 70 తులాల వెండితోపాటు ఒక మొబైల్ ఫోను లభ్యమైనట్లు తెలిపారు ఎంతో చాకచక్యంగా నిందితున్ని పట్టుకున్న ఎస్సై శ్రీనివాసు అతను సిబ్బందిని అభినందనలు తెలిపారు అదేవిధంగా గ్రామాలలోని ప్రజలు తమ విలువైన వస్తువులు నగదును ఇంట్లో ఉంచి వేరే ఊరికి వెళ్ళేటప్పుడు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లాలని సూచించారు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా ఇలాంటి నేరాలు తగ్గుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని జేడిపల్లి గ్రామానికి చెందిన కోళ్ల పెంటయ్య మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా 5వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కల్వన కృష్ణయ్య, మాజీ ఉప సర్పంచ్ ఖాజ, నాయకులు కృష్ణయ్య, పర్వతాలు, లాలయ్య గౌడ్, శివ రామస్వామి, సాదిక్, తిరుపతయ్య, సాయిలు, ఆంజనేయులు, శ్రీశైలం, బదిగయ్య, తదితరులు ఉన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
ప్రభుత్వ వైద్య కళాశాల / ప్రభుత్వ సర్వజన వైద్యశాల
జోగులాంబ గద్వాల జిల్లా

ప్రభుత్వ వైద్య కళాశాల మరియు సర్వజన వైద్యశాల జోగులాంబ గద్వాల యందు(56) వివిధ రకాలైన టెక్నికల్ / నాన్ టెక్నికల్ విభాగాలలో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేయుటకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడమైనది. దరఖాస్తులకు చివరి తేది : 31-08-2025. వివరాలకు ప్రభుత్వ వైద్య కళాశాల గద్వాల యందు సంప్రదించగలరు.

సూచన : అవసరాలకు అనుగుణంగా పోస్టులు భర్తీ చేయబడును.

ఇట్లు
తిరుమల ఏజెన్సీస్

## 5వ వార్డ్ లో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కోస్గి మేజర్ న్యూస్:** ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 12 ఏళ్ల తర్వాత కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు 5వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓం ప్రకాష్ గౌడ్ అన్నారు.ఆదివారం మున్సిపల్ పరిధిలోని మాసాయి పల్లి గ్రామంలో లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజా పాలనలో కొత్త రేషన్ కార్డులు పొందిన లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం సీఎం రేవంత్ రెడ్డి, కోడంగల్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతి రెడ్డి గార్ల నాయకత్వంలో ప్రభుత్వం ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. అలాగే అదేవిధంగా సెప్టెంబర్ నుండి కొత్త రేషన్ కార్డు దారులు రేషన్ షాప్ లలో సరుకులు పొందగలరని, ప్రతి అర్హుడైన కుటుంబానికి రేషన్ కార్డు అందజేయడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, కిష్టయ్య అధ్యక్షుడు దేవయ్య, ఉపాధ్యక్షుడు సిద్ధయ్యగౌడ్ డీలర్ వెంకటయ్య, చిన్న వెంకయ్య, బాలకిష్టయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## షరీఫ్ ఖాన్ సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ




**వంగూరు మేజర్ న్యూస్ :** షరీఫ్ ఖాన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన షరీఫ్ ఖాన్ సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. షరీఫ్ ఖాన్ సంతాప సభ నిర్వహించుకోవడం బాధాకరమన్నారు. షరీఫ్ ఖాన్ చిన్న వయసులో అనారోగ్యానికి గురై మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. షరీఫ్ ఖాన్ తండ్రి పాషా ఖాన్ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి సేవలుఅందించారన్నారు. షరీఫ్ ఖాన్ సేవా భావం కలిగి ఉండేవాడని అతని మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు.షరీఫ్ ఖాన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కే వి ఎన్ రెడ్డి మండల నాయకులు కార్యకర్తలు మిత్రులు కుటుంబీకులు పాల్గొన్నారు.

## నేడు ఎఫ్ఎల్ఎన్ పై టీఎల్ఎం మేళా



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో నేడు ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషన్ లిటరసీ,న్యూమరసీ)పై టిఎల్ఎమ్(బోధనా–అభ్యాస సామగ్రి)మేళా నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి నాగ్యా నాయక్ పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు భాషా నైపుణ్యమైన చదవటం వ్రాయటం,అంకగణిత నైపుణ్యాలైన చతుర్విధ ప్రక్రియలను విద్యార్థులకు బోధించుటకు ఉపయుక్తంగా ఉండేందుకు బోధనోపకరణాల ద్వారా సులువుగా అర్థమయ్యే రీతిలో బోధించుటకు ఉపాధ్యాయులు తయారుచేసిన బోధన అభ్యసన సామాగ్రిని ఈ మేళలో ప్రదర్శించనున్నారు.మండల పరిధిలోని ప్రతి పాఠశాల నుండి తెలుగు భాషకు సంబంధించి రెండు,ఆంగ్లభాషకు సంబంధించి రెండు,సామాన్య శాస్త్రానికి సంబంధించి రెండు,గణిత శాస్త్రానికి సంబంధించి రెండు బోధనోపకరణాలను ప్రదర్శించనున్నారు.వీటిలో ఉత్తమమైన ఉపకరణాలను పదింటిని ఎంపిక చేసి జిల్లాకు పంపిస్తామని,ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,మండల ప్రముఖులు హాజరై విజయవంతం చేయవలసిందిగా ఎంఈఓ నాగ్యా నాయక్ కోరారు.

## రేపు క్యాన్సర్ నిర్ధారణ,చికిత్సా శిభిరం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలో ఈ నెల 26 న లైన్స్ క్లబ్,రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి జయంతి సందర్భంగా ఉచిత కేన్సర్ నిర్ధారణ,చికిత్సా శిభిరం నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ ప్యాట్రాన్ హరినారయన భత్తడ్,రెడ్ క్రాస్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి తెలిపారు.హైద్రాబాద్ ఎం ఎన్ జె కేన్సర్ ఆస్పత్రి డాక్టర్ల చే శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మామిళ్లపల్లి గ్రామంలో పశువుల వరుస మరణాలు- రైతులలో ఆందోళన





**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :**ఉప్పునుంతల మండలం మామిళ్లపల్లి గ్రామంలో ఇరవై రోజుల్లో నాలుగు పశువులు వరుసగా మృతి చెందడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ముగ్గురు రైతులు లక్షల రూపాయల నష్టాన్ని చవిచూశారు. సామ చంద్రయ్యకు చెందిన రెండు ఆవులు, సామ చెన్నయ్యకు చెందిన ఒక కోడె, మాదుగుల శ్రీనుకు చెందిన కాడెద్దు వ్యాధులకు గురై చనిపోవడంతో గ్రామంలో కలకలం రేగింది. రైతులు మాట్లాడుతూ, పశువైద్య శాఖ నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి నెలకొన్నదని ఆరోపించారు. టీకాలు, మందులు సమయానికి అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ మెడికల్ షాపుల్లో వేల రూపాయలు ఖర్చు పెట్టినా పశువులను కాపాడలేకపోయామని వాపోయారు. ఒక్కో పశువుకు వ్యాక్సిన్ వేయించుకోవాలంటే రూ.200 వసూలు చేస్తున్నారని రైతులు విమర్శించారు.

**రైతుల వేదన:** "మా పశువులు వరుసగా చనిపోతుండటంతో జీవనాధారం దెబ్బతింటోంది. ప్రభుత్వ శాఖలో మందులు లేక బయట కొనుక్కోవడం ఖరీదు అవుతోంది. ప్రభుత్వం వెంటనే మందుల సరఫరా చేసి, నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం చేయాలి" అని సామా చెన్నయ్య డిమాండ్ చేశారు.

పశువైద్యాధికారి స్పందన: "చనిపోయిన పశువుల నుండి శాంపిల్స్ సేకరించాం. వ్యాధి స్వరూపం తెలిసిన వెంటనే సరైన చికిత్స అందిస్తాం. కానీ మందుల స్టాక్ కొరత కారణంగా కొన్ని పశువులకు మాత్రమే తాత్కాలిక చికిత్స అందించగలిగాం. వ్యాక్సిన్ చివరిసారి 11 నెలల క్రితం వచ్చింది. అప్పటి నుండి కొత్త సరఫరా రాలేదు" అని ఉప్పునుంతల మండల పశువైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గ్రామస్థులు పశువుల మరణంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని మందుల కొరతను తీర్చాలని, రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.



సామ చెన్నయ్య రైతు



పశువైద్య కేంద్రం వద్ద కాలం చెల్లిన మందులను మంటలో కాల్చివేస్తున్న దృశ్యం.



పశు వైద్యాధికారి
డాక్టర్ ప్రవీణ్ కుమార్

## సామాజిక సేవకుడికి ఘన సన్మానం - ఊట్కూర్ లో వెడ్డింగ్ యానివర్సరీ వేడుక

**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎల్బీ నగర్ వీధికి చెందిన డాక్టర్ రాఘవేంద్ర గౌడ్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ రాఘవేంద్ర గౌడ్ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయం. ఆయన సామాజిక సేవా తత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తోంది. దంపతులు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాము అన్నారు. కార్యక్రమంలో సందాపురం రవికుమార్, మల్లెపల్లి అశోక్, బండి నరేష్, ఎండి అర్షత్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ ( తెలంగాణ న్యాయ వేదిక ) నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు గా ఖాసిం యాదవ్.




**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లో ఉన్న న్యాయ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరియు అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టం సాధన కోసం ఇతర సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదిక గా ఏర్పాటైన లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ ( తెలంగాణ న్యాయ వేదిక) ఆదివారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గా తెల్కపల్లి మండలం బొప్పెల్లి గ్రామానికి చెందిన ఖాసిం యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఖాసిం యాదవ్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఈ పదవి బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు దూస గౌరిశం కు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా బాధ్యులు అప్పగించుటకు ప్రధాన కారణం ఉస్మానియా యూనివర్సిటీ లో న్యాయ విద్యను అభ్యసించుట మరియు నా యొక్క స్థానికత కూడా నాగార్ కర్నూలు జిల్లా, తెలకపల్లి మండలం, బొప్పల్లీ గ్రామానికి చెందిన వారిమే అని తెలిపారు.

## కేంద్రం తెచ్చిన బిల్లుపై విపక్షాల అభ్యంతరం అర్థరహితం

### బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అవినీతి కేసులో 30 రోజులు జైలుకు వెళితే ప్రధాని,సి ఎం తో సహా మంత్రులు పదవీ కోల్పోయే కేంద్రం తెచ్చిన బిల్లుపై విపక్షా లు చేస్తున్న అభ్యంతరాలు అర్థరహితం అని నారాయణ పేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.50 గంటల పాటు అరెస్టయిన ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యో గం పోతుందని అలాంటిది ఒక పి ఎం,సి ఎం,మంత్రులు పదవి నుంచి దిగిపోకుండ ఎలా ఉంటారనీ అన్నారు. తప్పు చేస్తే ఎవరినైనా తొల గించే బిల్లును వ్యత్రేకించడం అంటే పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిన విపక్షాల నాయకులు అవినీతి నుంచి తప్పించుకోవడానికే బిల్లును వ్యతిరేక్తిన్నారని అన్నా రు.ఈ బిల్లును ప్రజలు హర్షి స్తున్నారని అన్నారు.ఈ బిల్లు అమల్లోకి వస్తే దేశవ్యాప్తంగా విపక్షాల ప్రజా ప్రతినిధులు పదవులు కోల్పోతారని అన్నారు.కానీ కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లుతో కక్ష సాధింపు కు పాల్పడుతోందని విమర్శించ డం అర్థరహితమని అన్నారు. ఈ బిల్లును అందరూ స్వాగ తించాలనీ కోరారు.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి రు.61 వేలు ఆర్థిక సాయం

### -బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పూర్వపు విద్యార్థులు



**లింగాల, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన మండల పరిధిలోని మల్లెం చెరువు తండా కు చెందిన కిషన్ నాయక్ కుటుంబాన్ని చూసి చలించి పోయిన అతని మిత్రులు ఆదుకుంటూ మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ రు.61 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి అందరికీ ఆదర్శంగా నిలిచిన సంఘటన ఆదివారం మల్లెం చెరువు తండా లో జరిగింది. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కిషన్ నాయక్ బల్మూరు మండలము కొండనాగుల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. మల్లెం చెరువు తండా అతని లోని స్వగృహంలో మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి మనోధైర్యం కల్పించి గొప్ప మనసు చాటుకున్నారు. ఇంటికి పెద్ద దిక్కై కుటుంబాన్ని పోషిస్తున్న మృతి చెందితే ఆ కుటుంబాలు దిక్కులేకుండా పోతున్నాయని అందుకే పదవ తరగతి చెందిన మిత్రులంతా కలిసి బాధిత కుటుంబాలకు చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. పేదరికంతో మగ్గుతున్న స్నేహితుల కుటుంబాలకు ఆర్థికపరంగా ఆదుకోవడానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను విస్తృత పరిచి నిరుపేద పిల్లలకు విద్య పరంగా చేయూత అందజేయనున్నట్లు వెల్లడించారు.

## నారాయణపేట - కోడంగల్ భూ నిర్వాసితులకు మద్దతుగా బీజేపీ మండల కమిటీ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కానుకుర్తి గ్రామంలో నారాయణపేట - కోడంగల్ ప్రాజెక్టు భూనిర్వాసితుల రిలే నిరాహార దీక్షలు 18వ రోజుకు చేరింది వారికి మద్దతుగా బిజెపి మండల కమిటీ సంఘీ భావం తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోపాల్ రావు మరియు బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షుడు అబ్దుల్ నవ్య ,రాజశేఖర్ గౌడ్ ,వెంకట్రాములు ,నారాయణ ,మరియు అంజయ్య గౌడ్, మండల అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ ప్రాజెక్టుకు బిజెపి వ్యతిరేకం కాదు, అని కాంగ్రెస్ ప్రభుత్వం డిపిఆర్ ప్రకటించి రైతులకు సరైనటువంటి, నష్టపరిహారాన్ని ప్రకటించాలన్నారు.ప్రాజెక్టులో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ తక్షణమే స్పందించి,రైతులకు న్యాయం చేయాలి లేని పక్షంలో బిజెపి తరఫున ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రాష్ట్ర స్థాయి సుబ్రతో ఫుట్ బాల్ పోటీలకు బయలు దేరిన పేట క్రీడాకారులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి సుబ్రతో ఫుట్ బాల్ కప్ పోటీలకు నారాయణపేట క్రీడాకారులు బయలు దేరారు. నారాయణపేట జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 15, అండర్ 17 బాలుర జట్లు.ఈ నెల 24 నుండి 26 వరకు రంగారెడ్డి జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొనడానికి బయదీయి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, పిడి లు రవి కుమార్, రామ్మోహన్, బాల రాజ్, ఆంజనేయులు, సత్యం లు పాల్గొన్నారు.

## నేడు తోళ్ల రమేష్ యాదవ్ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలం రాయిచెడు గ్రామంలో కీర్తిశేషులు తోళ్ల రమేష్ యాదవ్ ఐదవ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. శ్రీ వివేక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరుగనున్నట్లు కుటుంబ సభ్యులు గౌడుగు నవీన్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక యువత ఉద్దేశపూర్వకంగా చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థులు ఈ శిబిరంలో పాల్గొని పండ్ల పంపిణీ, వైద్య సలహాలు, ఆరోగ్య పరీక్షల ద్వారా లాభం పొందవచ్చని తెలిపారు. వృద్ధులు, చిన్నపిల్లలు, వ్యాధిగ్రస్తులకు ఇది ఎంతో ఉపయోగకరమవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారీ వర్షాలతో నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు**



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాగర్కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం కార్వాంగా గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించడం జరిగింది. సందర్భంగా కారువంగ గ్రామంలో పత్తి రైతుల పంటలను పరిశీలించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధము పర్వతాలు మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల వ్యవసాయం పూర్తిగా దెబ్బతిని పంటలు నీటి తో మునిగిపోయి రైతులు తీవ్రమైన అప్పుల బాధలో మునిగిపోయారని అన్నారు. కారువంగా గ్రామంలో 7 ఎకరాల విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు వేశారని అందులో 2వేల ఎకరాల విస్తీర్ణంలో పత్తిని సాగు చేస్తున్నారని ఇటీవల కురిసిన వర్షాలతో చేతికొచ్చే సమయంలో పంట పూర్తిగా నీట మునిగి నష్టపోయి ఉన్నారని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని చెప్పారు. ఒక ఎకరానికి పత్తి పంట వేయడానికి 40 నుంచి 50 వేలు రైతులకు ఖర్చవుతుందని అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టి పంట పండిస్తే దిగుబడి వచ్చే సమయంలో వర్షాలు పడి ఉన్న పంట నష్టపోవడంతో రైతాంగం విత్తనాలు ఎరువులు పురుగుమందులకు చేతికష్టం కూలీలకు ఇచ్చిన డబ్బులు అన్నీ కూడా అప్పులుగా మిగిలిపోయాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ రెవిన్యూ శాఖల ద్వారా సర్వే చేయించి నష్టపోయిన ప్రతి పంటకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా పత్తి పంట వాణిజ్య పంట కావడంతో పెట్టుబడి ఎక్కువగా అవసరం పడుతుందని అందుకోసం అప్పులు తీసుకొచ్చి రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని ఎకరాకు 50 వేలు నష్టపోయారనీ, అదే విధంగా బ్యాంకు రుణాలను తక్షణమే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్ మండల నాయకులు కాశన్న రైతులు కృష్ణయ్య శంకర్ పర్శరాములు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం.

**- కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే.**








**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామానికి చెందిన లస్కరీ శ్రీను (35) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన కల్వకుర్తిలో చోటుచేసుకుంది. ఆదివారం స్థానికులు తెలిపిన వివరాలు లస్కరీ శ్రీను తన మటన్ వ్యాపారం నిమిత్తం కల్వకుర్తి పట్టణానికి వచ్చి తమ పనులు ముగించుకొని ఉదయం దాదాపు 11 గంటల సమయంలో తన స్వగ్రామమైన తాండ్ర కు బైక్ పై వెళుతుండగా సిబిఎం కళాశాల సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో లస్కరి శ్రీను అక్కడికక్కడే మృతిచెందారు. పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, రోడ్డు ప్రమాదం గల కారణాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు, మృతుని కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు, తక్షణ సాయంగా మూడు వేల రూపాయల నగదును ఎమ్మెల్యే అందజేశారు, మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు, భార్య ఉన్నారు. ఇంటికి పెద్దదిక్కుని కోల్పోయామని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు, పిల్లల రోదనలు చూసి అందరిని కంటతడి పెట్టించాయి, ఒక్కసారిగా తాండ్ర గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, బంధువులు వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంట పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్. నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకటేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

## నేనుసైతం ఆధ్వర్యంలో పూజ సామాగ్రి పంపిణీ

- 711 దేవాలయాలకు, వినాయక మండపాలకు పంపిణీ
- ఏపీ, కర్ణాటకకు పూజ సామాగ్రిలి
- డ్రెస్ కోడ్ ఫ్లెక్సీలు సైతం పంపిణీ
- సొంత నిధులతోనే.... పంపిణీ
- రెండు, మూడు నెలలకు సరిపడా సామాగ్రి పంపిణీ
- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఈ నెల 27న వినాయక చవితిని పురస్కరించుకొని 711 పురాతన దేవాలయాలకు, వినాయక మండపాలకు పూజా సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద అధ్యక్షులు దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు. వినాయక మండపాలకు అవసరమయ్యే 31 రకాల పూజ సామాగ్రితో పాటు పురాతన దేవాలయాల్లో ప్రతిరోజు నిత్య పూజకు అవసరమయ్యే 22 రకాల అన్ని సామాగ్రిని స్వచ్ఛందంగా అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లాతో పాటు నారాయణపేట, వనపర్తి, గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలతోపాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో పలు దేవాలయాలకు ఈ ధూపదీప నైవేద్య కార్యక్రమం సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఏపీ, కర్ణాటకకు పూజ సామాగ్రి : తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రలలో ఈ ఉచిత పూజ సామాగ్రి పంపిణి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ప్రవీణ్ పేర్కొన్నారు. ఏపీలోని కర్నూల్, నంద్యాల, కడప, అనంతపూర్, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గిద్దలూరు, విజయవాడ, గుంటూరు తదితర జిల్లాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని రాయిచూర్, సింధనూర్, గుల్బర్గా ప్రాంతాల్లో తెలుగువారు నివాసం వుండే పలు పురాతన దేవాలయాలకు, వినాయక మండపాలకు నేనుసైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పూజా సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు ప్రవీణ్ తెలిపారు. డ్రెస్ కోడ్ ఫ్లెక్సీలు సైతం పంపిణీ : ఈ ఉచిత పూజ సామాగ్రి పంపిణీ తో పాటు దేవాలయానికి వచ్చే భక్తులు విధిగా సాంప్రదాయ వస్త్రధారణతో రావాలని సూచించే ఫ్లెక్సీలను సైతం పంపిణీ చేస్తున్నట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు. దేవాలయాల ప్రధాన రహదారుల వెంబడి ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల భక్తులలో కొంతమేర మార్పు వస్తుందని ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సొంత నిధులతోనే.... పంపిణీ...సొంత నిధులతోనే ఈ ధూప దీప నైవేద్యం పంపిణీ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని ప్రవీణ్ తెలిపారు. ఏ ఒక్కరి నుండి చందాలు తీసుకోకుండా తమ సొంత నిధులతోనే నేనుసైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పురాతన ఆలయాలకు, వినాయక మండపాలకు పూజ సామాగ్రిని పంపిణీ చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు . వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేనుసైతం స్వచ్ఛంద సంస్థ సభ్యులు కొంగర పవన్ కుమార్, రెయిన్ బో శ్రీనివాస్, తిరుమల లక్ష్మీనారాయణ, ప్రియ, సత్యం, దస్తయ్య, కొందూరు శ్రీహరి, కొందూరు శ్రీహరి, గణేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త నియోజకవర్గాల విభజన కేంద్రం ప్రభుత్వం త్వరలో నిర్ణయిస్తున్నట్టు సమాచారం...




**అలంపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని కొత్త నియోజకవర్గాల విభజనలో భాగంగా ఆయా నియోజకవర్గాలను కొత్త నియోజకవర్గాలుగా ఏర్పాటు చేసే క్రమంలో కేంద్ర ప్రభుత్వం ముందుకు దూసుకుపోతున్నట్టు సమాచారం అయితే జోగులాంబ గద్వాల నియోజకవర్గంలోని గద్వాల్ నియోజకవర్గం మరియు అల్లంపూర్ నియోజకవర్గం ఉన్న క్రమంలో మరో కొత్త నియోజకవర్గం ఏర్పాటు చేసే క్రమంలో జోగులాంబ గద్వాల్ జిల్లాకు అవకాశం దక్కబోతున్నట్టు సమాచారం అయితే ఇందులో భాగంగా అల్లంపూర్ నియోజకవర్గం లోని రాజోలి, వడ్డేపల్లి, ఐజ, అందులో గట్టు మండలం లేదా కొన్ని గ్రామాలను మరియు మల్దకల్ మండలంలో కొన్ని గ్రామాలను మండలాలను కలిపి మరో కొత్త మండలంగా ఏర్పాటు చేయబోతున్నట్టు సమాచారం అయితే ఐజ నియోజకవర్గంగా చేసే క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినట్టు సమాచారం అయితే త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల విభజన భాగంలో గద్వాల జిల్లాకు అవకాశం దక్కబోతున్నట్టు సమాచారం.

## చేపల వలకు చిక్కుకున్న కొండచిలువ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శివారు దగ్గర ఉన్న పెద్దవాగులో చేపల వలకు కొండచిలువ చిక్కుకున్న ది ఆదివారం ఉదయం చేపల కోసం వాగులో వలను ఉంచగా దానిలో కొండచిలువ అగుపించడంతో తెలుగు ఒల్లూరు ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలుపగా ఈ విషయాన్ని సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపకుడు కృష్ణ సాగర్ కు తెలపడంతో అతను వచ్చి కొండచిలును పట్టుకొని వనపర్తి అడవి ప్రాంతాల్లో వదిలిపెట్టారు ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారిని స్వప్న జయరాం భరత్ తదితరులున్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళులు



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** పాలమూరు రెడ్డి సేవా సమితి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో దివంగత నేత సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభను రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ సెంటర్ నందు ఆదివారం నిర్వహించి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి బీద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కార్మిక కర్షక రైతు కూలీల బాగోగులకై అహర్నిశలు శ్రమించారని తెలిపారు . సుధాకర్ రెడ్డి నైతిక విలువలతో కూడిన రాజకీయాలతో రాణించి పార్లమెంటు సభ్యులుగా సిపిఐ ప్రధాన కార్యదర్శిగా ఉన్నతమైన పదవులను అలంకరించి అందరి అభిమానాలు చూరగొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్రెడ్డి, కోశాధికారి మల్లు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి సభ్యులు కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్స్ సీసీ కుంట మండల నూతన కమిటీ ఎన్నిక



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా అధ్యక్షుడు నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, గోపి, కోశాధికారి బాలచందర్, జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ వ్యవస్థాపకులుగా సి యాకోబు, గౌరవ అధ్యక్షులుగా నజీర్, మండల అధ్యక్షుడిగా పీటర్, ఉపాధ్యక్షునిలుగా రాఘవేందర్,ప్రధాన కార్యదర్శిగా సాగర్, కోశాధికారిగా శరత్ కుమార్, కార్యదర్శిగా బాలు, ప్రచార కార్యదర్శిగా జాన్, కుటుంబ భరోసా మండల ఇంచార్జ్ గా ఖాదర్ లను ఎన్నుకున్నారు. మండల కమిటీకి ఎన్నికైన వారికి జిల్లా అధ్యక్షులు నరసింహ జిల్లా కార్యవర్గ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో చిరంజీవి, అంబాజీ, వెంకటేష్, నరసింహ, ఇసాక్, శ్రీనివాస్,ప్రసాద్, ప్రవీణ్, విష్ణు,మధు, యువరాజ్, బాల్ రాజ్, మురళి, సతీష్ పాల్గొన్నారు.

### 84వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పిహెచ్‌డి అందుకున్న :డాక్టర్ జె. బాబులాల్ (జెబిఎల్)



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** 84వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ నుంచి డాక్టర్ జె. బాబులాల్ (జెబిఎల్) పిహెచ్‌డి అందుకున్నారు. 19-8-2025న ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ నుంచి డాక్టర్ జె. బాబులాల్ (జెబిఎల్) పిహెచ్‌డి అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని విద్యా ఫ్యాకల్టీ డీన్ మరియు పాలమూరు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ ఎల్.బి. లక్ష్మీకాంత్ రాథోడ్ మార్గదర్శకత్వంలో డాక్టర్ జెబిఎల్ టైక్వాండో పోటీ అంశంపై పిహెచ్‌డి చేశారు.డాక్టర్ జెబిఎల్ అంతర్జాతీయ టైక్వాండో ఆటగాడు. దక్షిణ కొరియాలో జరిగిన ఆసియా టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ఆయన పాల్గొన్నారు మరియు అనేక దేశాలలో కూడా పాల్గొన్నారు మరియు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు గెలుచుకున్నారు. ఆయనకు "దక్షిణ కొరియాలో జరిగిన ఆసియా ఛాంపియన్‌షిప్‌లో ఉత్తమ ప్రదర్శన" అవార్డు లభించింది. ఆయన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో అనేక జాతీయ మరియు అంతర్జాతీయ టైక్వాండో ఆటగాళ్లను తయారు చేశారు. క్రీడలు, శారీరక విద్య మరియు విద్యా ప్రపంచం నుండి ఈ క్రింది ప్రముఖ వ్యక్తులు తమ శుభాకాంక్షలు తెలిపారు. ప్రొఫెసర్ కుమార్. ఎం.పలుగరామ్ ఓయూ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ నరేష్ రెడ్డి ఓయూ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ జితేంద్ర నాయక్ ఓఎస్డీ వీసీ ఓయూ, ప్రొఫెసర్ జె. ప్రభాకర్ రావు, ప్రొఫెసర్ ఎల్.బి. లక్ష్మీకాంత్ రాథోడ్, ప్రొఫెసర్ పి. రాజేష్ కుమార్, ప్రొఫెసర్ బి. సునీల్ కుమార్, ప్రొఫెసర్ కె. దీపాల, డాక్టర్ జె. కళ్యాణ్ డాక్టర్ జె. ప్రేమ్ కుమార్ ప్రొఫెసర్ కిషన్ రావు, డాక్టర్ ఎస్. సోమేశ్వర్ రావు డాక్టర్ కె. రాం రెడ్డి, డాక్టర్ అశోక్ డాక్టర్ జె. బాబులాల్‌ను అభినందించారు మరియు అతని భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు.

### గణేష్ మండపాల దగ్గర విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి...



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా క్రింద చూపిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఓ. రాజశేఖరం తెలిపారు. గణేష్ మండపాలలో తీసుకోవలసిన భద్రతా చర్యలు గణేష్ మండప నిర్వాహకులకు మరియు ఎలక్ట్రిషియన్లకు సూచనలు.. ఎలక్ట్రికల్ లైన్‌ల కింద లేదా ట్రాన్స్‌ఫార్మర్‌ల దగ్గర గణేష్ మండపాలను ఏర్పాటు చేయడం మానుకోండి. గణేష్ మండపానికి విద్యుత్ తీసుకునే సర్వీస్ వైరు జాయింట్ లేకుండా చూసుకోగలరు. విద్యుత్ తీగలు ఇనుప పైపులను మరియు ఇనుప పైపులతో వేసిన టెంట్ తాకకూడదు. అవసరమైతే వైరు తాకినచోట సరైన ఇన్సులేషన్ చేయగలరు. గణేష్ విగ్రహ మండపానికి కావలసిన లోడు ప్రకారం తగిన సామర్థ్యమైన సర్వీస్ వైరు మరియు రేటెడ్ ఇన్సులేషన్ గల కేబుల్ ఉపయోగించుకోవాలి. సర్వీస్ కేబుల్స్ యొక్క హుకింగ్‌లను చేయవద్దు. వైర్లను నేలపై ఉంచవద్దు. తప్పనిసరి అయితే సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. సరైన ఎర్తింగ్ తో 3-పిన్స్ సాకెట్ ప్లగ్గులను ఉపయోగించాలి. ఒకసారి సర్వీస్ వైర్ విద్యుత్ స్తంభానికి అమర్చిన తర్వాత, సంబంధిత ఏరియా లైన్మెన్ లేదా జె.ఎల్.యం.కు తెలియకుండా ఎటువంటి మార్పులు చేయకూడదు. ఇన్వర్టర్ లేదా జనరేటర్ ఉపయోగించినట్లయితే, రిటర్న్ కరెంటు ప్రవాహాన్ని నివారించడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవాలి.

## గవినోళ్ల కృష్ణారెడ్డి కి నివాళులర్పించిన మంత్రి వాకిటి శ్రీహరి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తండ్రి స్వర్గీయ గవినోళ్ల కృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం మండల పరిధిలోని ధమగ్నాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే జిఎంఆర్ నివాస గృహంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ కొత్తకోట సీతాదయాకర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నే జీవన్ రెడ్డి, జిల్లా ఎస్పీ జానకి లు గవినోళ్ల కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.తండ్రి చూపిన బాటలో నడుస్తూ పేద ప్రజలకు సేవ చేస్తూ ఆయన ఆశయ సాధనకై కృషి చేస్తున్న జిఎంఆర్ ను అన్నివేళలా మనోధైర్యం ఇవ్వాలని వారు కోరారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.జిల్లా, నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరై కృష్ణారెడ్డికి నివాళులర్పించారు.అంతకుముందు స్వర్గీయ కృష్ణారెడ్డి సతీమణి, ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు, సోదరుడు జి. భాస్కర్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు తండ్రి సమాధి వద్ద వెళ్ళి నివాళులర్పించారు.

## సంఘటిత ఉద్యమాలకు సిద్ధం




**పాలమూరు మేజర్ న్యూస్:** స్కీం వర్కర్లు,అసంఘటిత సాంప్రదాయ కార్మికులతో పాటు, విద్యుత్తు, ట్రాన్స్పోర్టు, రైల్వే, జిల్లాలోని పోలేపల్లి షెజ్, బాలానగర్ నుండి అడ్డాకుల వరకు ఉన్న ఫార్మా వంటి ఉత్పత్తి రంగాల పారిశ్రామిక ప్రాంతల్లో కార్మికులను సంఘటిత పరిచి వారి సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం సిఐటియూ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పారిశ్రామిక ప్రాంతాల్లో కేంద్రీకరించి పనిచేయాలని, దోపిడీకి గురవుతున్న కార్మికులను చైతన్యం చేయాలని, సంఘాలు ఏర్పాటు చేయాలని, యాజమాన్యాల దోపిడి అరికట్టి, సంఘ విస్తరణకు కృషి చేయాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దిప్లా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ. రాములు, సిఐటియు నాయకులు ఖమర్ అలీ, తిరుమలయ్య వేణుగోపాల్ ,రాజ్ కుమార్ ,చంద్ర కాంత్ ఆంజనేయులు, నారాయణ ,చంద్రమ్మ,కురుమూర్తి ,పద్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సానుభూతి కోసం హంగామా చేస్తున్న మాజీ మంత్రి




**పాలమూరు మేజర్ న్యూస్:** సానుభూతి పొందడం కోసమే యూరియా కొరత అంటూ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హంగామా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుపటి రామస్వామి విమర్శించారు. యూరియా కోసం వచ్చి సొమ్మసిల్లి పోతున్నామని, బీ ఆర్ ఎస్ పార్టీ అభిమానులు, నాయకులతోనే చెప్పించడం సిగ్గుచేటు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరియా దొరకడం లేదని మాజీ మంత్రి చేస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులకు యూరియా అందించలేదని, రైతులు అష్ట కష్టాలు పడి పండించిన పంటకు గిట్టుబాటుధర కల్పించలేదని, కొనుగోలు చేసే కేంద్రాలు లేక కళ్ళముందే వర్షాలకు కొట్టుకపోయి ఘటనలు చూసామని వివరించారు. ఎంతోమంది రైతు గుండెలు ఎన్నో ఆగిపోయాయని, మరి కొంతమంది రైతులు పండించిన ధాన్యం మీదనే పండుకొని చలి తీవ్రతను తట్టుకోలేక ప్రాణాలు పోగొట్టుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు, అదనంగా 500 బోనస్ ఇచ్చి ఆదుకుంటుందని, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి రైతుల కండగా ఉంటుందన్నారు. మంచికి చెడుకు తేడా తెలియకుండా మాట్లాడటం బీఆర్ఎస్ నాయకులకు తగదన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారెంటీల అమలుతో ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని, విద్యావంతుడు మేధావి అయిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి పాఠశాలలు దత్తత తీసుకొని, డిజిటల్ క్లాసులతో పేద విద్యార్థులకు విద్యాదాతగా నిలుస్తున్నాడని తెలిపారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గోర్ బంజారా హక్కుల సాధన సమితి ప్రారంభోత్సవం

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 24):**
పరిగి మండల కేంద్రంలో న్యూ గ్రాండ్ రెస్టారెంట్ లో ప్రతి తండా సేవాలాల్ కమిటీ సభ్యులతో అదేవిధంగా ప్రజాసంఘ నాయకులు సమక్షంలో సేవలాల్ మహారాజ్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో పూజ చేసి వారి యొక్క ఆశయాలను ఆచరిస్తూన్న (ఎల్.హెచ్.పి.ఎస్.) నాయకులు గోవింద్ నాయక్,అలాగే అబ్దుల్ కలాం గ్రహీత మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు మంచాన్ పల్లి శ్రీనివాస్, నారాయణపూర్ అనంతయ్య, పెద్దలు సయ్యద్ పల్లి రాములు, సింగం, అందరి సమక్షంలో గోర్ బంజారా సమాజం యొక్క ఆశయాలను ముందుకు ఎలా తీసుకుపోవాలి వారి యొక్క చరిత్ర గురించి వారికి తెలియపరిచి అలాగే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంత రాజ్యాధికారం సాధించడం ప్రతి సాధారణ వ్యక్తి రాజ్యాధికారం కోసం పాటుపడాలని మన హక్కు కోసం మనమే ప్రశ్నించే గొంతుల మారాలని ప్రతి బంజారా సమాజానికి తండ వాసులకు మేల్కొల్పాలి అని తెలిపారు. అదేవిధంగా ప్రతి తండాను రెవెన్యూ గ్రామ



పంచాయతీగా తీర్చిదిద్దాలి. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు సామాజిక సమానత్వం, విద్యా ఉపాధి, వ్యాపారం, మరియు సంప్రదాయ పరిరక్షణ అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఎంతో విజయవంతంగా పెద్ద ఎత్తున తాండవాసులు ఒక పండగల జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వర్థ్య వినోద్ జాదవ్, ఉపాధ్యక్షులు వీరేందర్ ఇద్దరు మాట్లాడుతూ బంజారా సమాజాన్ని అభివృద్ధి చెందిన దిశగా అడుగులు ముందుకు వేస్తాము అని భారత రాజ్యాంగం బద్దంగా మా కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు.

# వినాయక మండపం ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి : ఎస్ఐ వసంత్



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 24):** వినాయక మండపం ఏర్పాటుకు ముందుగానే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతి పత్రంను పొందాలని దోమ ఎస్ఐ వసంత్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండపం ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో అప్లైచేసిన తర్వాత సంబంధిత పోలీస్ స్టేషన్‌కు దరఖాస్తు కాపీ ఖచ్చితంగా సమర్పించాలని వెల్లడించారు. మండపాలను రహదారులు, అంబులెన్స్ మార్గాలు, అగ్నిమాపక వాహనాల మార్గాలకు అడ్డంకులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా అమర్చాలని, షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకొని తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగులు వాడరాదనీ, ప్లాస్టిక్ వాడకాన్నితగ్గించాలనిసూచించారు. అధిక శబ్దం, డీజే మ్యూజిక్ వాడరాదని పేర్కొన్నారు. ఊరేగింపుల కోసం ముందస్తు అనుమతి తీసుకుని, పోలీసులు సూచించిన మార్గంలోనే జరపాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైనచర్యలు తీసుకుంటామన్నారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నభి పండగల నేపథ్యంలో రేపు మంగళవారం నాడు 10:00గంటలకు దోమపోలీస్ స్టేషన్‌లో మండలంలోని వివిధ గ్రామాల గణేష్ హిందు ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు వివిధ గ్రామాలమాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు రాజకీయ నాయకులు పాల్గొనాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో ఫీస్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఎస్సై వసంత్ తెలియజేశారు.

# ప్రజా ఆరోగ్యమే యువజన కాంగ్రెస్ ధ్యేయం : కందాడి శ్రవణ్ రెడ్డి



**కీసర,మేజర్ న్యూస్ (ఆగస్టు 24)**
దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాల వార్డ్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి నాయకత్వం వహించిన దమ్మాయిగూడ మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కందాడి శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, "సమాజంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యం కాపాడటం యువజన కాంగ్రెస్ ప్రధాన ధ్యేయం. ప్రజలకు అవసరమైన వైద్యసేవలు అందించేందుకు ఇలాంటి శిబిరాలను తరచుగా నిర్వహిస్తాం. యువత ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలిచేలా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ బర్లపాటి, కీసర మండల ఉపాధ్యక్షులు అఖిలేష్ రెడ్డి, కొమ్ము ప్రవీణ్ సమన్వయంతో జరిగిన ఈ శిబిరాన్ని లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ వైద్యులు నిర్వహించారు. శిబిరానికి పెద్ద ఎత్తున స్థానికులు హాజరై రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, స్త్రీరోగాలు తదితర పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు పొందారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు మప్పు రామారావు, కీసర మండల అధ్యక్షులు కోలా కృష్ణ యాదవ్,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ జిల్లా ఇన్‌చార్జ్ సురేష్, జిల్లా అధ్యక్షులు అజయ్ బొమ్మకు, మాజీ యువ అధ్యక్షులు కందాడి శివరాం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి హనుమంత్ రెడ్డి, లక్ష్మీనారాయణ, బక్కని కుమార్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొనడంతో శిబిరం విజయవంతమైంది.

## బండ మాదారం విలేజ్ రోడ్డును

# 4 ఫీట్లకు పెంచండి...

- ఎంపీ ఈటలను కోరిన బండ మాదారం గ్రామ బిజెపి నాయకులు
- పిఎసిఎస్ డైరెక్టర్ మేకల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి
- సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈటెల



**మేడ్చల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 24):**
బండ మాదారం క్వాటర్స్ నుంచి బండ మాదారం గ్రామం మీదుగా శ్రీ రంగవరం జిల్లా పరిషత్ పాఠశాల వరకు రోడ్డుకు ఇరువైపులా నాలుగు ఫీట్ల వెడల్పుతో బిటి రోడ్డును విస్తరించి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని బండ మాదారం గ్రామ బిజెపి నాయకులు ఆదివారం ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందించి రోడ్డు పనులను తొందరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్, బీజేపీ నాయకులు మేకల దేవేందర్ రెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోచయ్య ముదిరాజ్, బండ మాదారం మత్స్యశాఖ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మందిర్ ప్రహరి గోడ నిర్మాణానికి సహకరించండి

- తాండూరు ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



**హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో మనోహర్ రెడ్డిని కలిసిన కోటపల్లి నాయకులు**

**కోటపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 24):**
కోటపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న హనుమాన్ మందిర ప్రహరీ గోడ నిర్మాణానికి సహకారం అందించడంతోపాటు కోటపల్లి మండల కేంద్రంలోని అన్ని కమిటీ హాల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని తాండూరు ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డిని కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య తదితరులతో ఆదివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి అనంతరం కోటపల్లి అభివృద్ధిపై మాట్లాడారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో.. మార్కెట్ కమిటీచైర్మన్ అంజయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిత్ర శేఖర్, మాజీ సర్పంచ్ లు జ్ఞానేశ్వర్, శివానందం, కృష్ణ, మాజీ ఎంపీటీసీ సమ్మయ్య, మత్స్య శాఖ మాజీ చైర్మన్ నక్కల బందయ్య, గ్రామ పెద్దలు అమర్నాథ్ పంతులు, కిరణ్ కుమార్, కృష్ణ కుమార్, చాకలి రమేష్‌లు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడల్లో సాల్విడ్ విద్యార్థుల ప్రతిభ

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 24):**
పరిగి జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడల్లో సాల్విడ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కుల్కచర్ల మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ క్రీడల్లో బాలికల విభాగంలో అండర్ 14, అండర్ 17 సాల్వీడ్ విద్యార్థులు మొదటి బహుమతి సాధించారు. విజయం సాధించిన విద్యార్థులకు మండల నాయకులు బహుమాతులు ప్రధానం చేశారు. విద్యార్థుల క్రీడా అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు కేశవులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు కేశవులు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతం నుండి మరింత మంది విద్యార్థులను సిద్ధం చేసి దేశవాళీ క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తా అన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బొడ్డు వెంకటన్న భార్య పద్మ గుండె సంబంధిత వైద్యం కొరకు నిమ్స్ ఆస్పత్రికి సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల రూపాయల ఎల్ ఓ సి ని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి , కురుమూర్తి దేవస్థాన మాజీ చైర్మన్, మదనపురం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, ఖాజా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒరిగిన స్తంభం పొంచివున్న ప్రమాదం





**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పట్టణకేంద్రంలోని మర్లు మహాలక్ష్మి అపార్ట్మెంట్ ముందు ఉన్న కరంట్ స్తంభం రోడ్డు వైపు ఒరగడంతో ప్రమాదం పొంచివుందని అపార్ట్మెంట్ వాసులు మరియు వాహన చోదకులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.ఈ రోడ్డు మార్గం ఎం వీ ఎస్ కళాశాలకు ,క్రిస్టియన్ పల్లికి వెళ్లే రద్దీ రోడ్.విద్యుత్ అధికారులు చొరవ తీసుకొని విద్యుత్ స్తంభంను సరిచేయాలని కోరారు.స్తంభానికి కేబుల్ వైర్లు కూడా ఇబ్బందికరంగా ఉన్నాయని కాలనీ వాసులు అన్నారు.అపార్ట్మెంట్ లోపలికి వెళ్లే మార్గానికి కూడా అడ్డుగా ఉందని అపార్ట్మెంట్ వాసులు తెలిపారు.విద్యుత్ స్తంభానికి చెట్టు కూడా దగ్గరగా ఉండడంతో చెట్టుకొమ్మలు విరిగి కరంట్ వైర్లపై పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంది.విద్యుత్ అధికారులు స్పందించాలని అపార్ట్మెంట్ వాసులు విజ్ఞప్తి చేశారు.

### నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ లో కింగ్ షోటోకాన్ విద్యార్థులకు బంగారు , రజత, కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులు.




**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రీ తెలిపారు. ఈ పోటీలో ఆయా విభాగాల్లో హుమేర, ఖిద్ర, హఫ్స, ఆయేషా, గుల్ ఫిషా, తనీష్, అమాన్ , సూఫియాన్ సాబేర్ పాష, బిలాల్, జుల్ఫికర్, ఫైజాన్, హుజేఫ్ లు బంగారు పతకాలు, నిఖిల్ , నబీల్, రజత పథకాలు, ఖాసిం, అహ్మద్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. వీరు జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్ స్కూల్ ఆవరణలో గత కొన్నేళ్లుగా కరాటే శిక్షణ అందుకుంటున్నట్లు తెలిపారు. గతంలో పలు జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీల్లో కింగ్ షోటోకాన్ విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు నిహాన్ షోటోకాన్ చీఫ్ ఫౌండర్ రవీందర్ కుమార్ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.

## చేప పిల్లలు వదిలిన మత్స్య కార్మికులు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న అంకిళ్ల గ్రామపంచాయతీలోని ఉన్న వదన్న చెరువులో మత్స్య కార్మికులు చేప పిల్లలను వదలడం జరిగింది. ఈ సందర్భంగా మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ఎల్లపు వెంకటయ్య మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాలకు ఓడన్నా చెరువు కుంట నిండడంతో లక్ష యాభై వేల చేప పిల్లలు వదలడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రెండు లక్షల 50 వేల చేప పిల్లలను కొనుగోలు చేసి గ్రామ మత్స్య శాఖ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వదలడం జరిగిందని తెలిపారు. చేపలు పెరగడం వలన గ్రామంలో ఉన్న మత్స్య కార్మికులకు జీవనోపాధి ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా మత్స్య కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, చిన్న వెంకటయ్య, పెంటన్న ,మల్లేష్, అనంతయ్య, గోపి ,మహేందర్ ,చిన్నప్ప, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలోనే గ్రామాల అభివృద్ధి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రజా పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండల పరిధిలోని యంగం పల్లి, జీడిపల్లి తండా, వెంకటాపూర్ తండాలో ఎమ్మెల్యే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. యంగం పల్లి నుండి జిల్లెల్ల వరకు రెండు కోట్లతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు, అదేవిధంగా జీడిపల్లి తండా లో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు, అనంతరం వెంకటాపూర్ తండాలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలోనే పల్లెల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, పల్లెల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు, ప్రతి గ్రామ పంచాయతీకి తాండాలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం బీటీ రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు, ప్రజా పాలన ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు, ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, మార్కెట్ డైరెక్టర్ రమకాంత్ రెడ్డి, నాయకులు సురేందర్ రెడ్డి, తహసిల్దార్ ఇబ్రహీం, పంచాయతీరాజ్ డిఈ బసవలింగం, డి ఎల్ పి ఓ నర్సిరెడ్డి, ఏఈ శ్రీను నాయక్, ఏపీఎం చంద్రయ్య, యువ నాయకులు పడకంటి వెంకటేష్, దున్న సురేష్, కిరణ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు ఉన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలు విడుదల చేయాలి




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రీయంబర్స్మెంట్ 8150 కోట్ల రూపాయల విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మెరకై ఆదివారం ధర్నా చౌక్ దగ్గర ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష నిర్వహించారు.ఈ దీక్ష ప్రారంభానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ హాజరై మాట్లాడుతూ ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యారంగంపై చిన్న చూపు చూస్తుందని అన్నారు. రాష్ట్రంలో మద్యం పై ఉన్న ధ్యాస విద్యారంగంపై లేదని వారు అన్నారు. మద్యానికి మంత్రి ఉన్నాడు గాని విద్యకు మాత్రం మంత్రి లేని పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో కనిపిస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 90% పైగా గురుకులాలు అద్దె భవనంలో నడుస్తున్నాయి. సొంత భవనాలు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు. పాలమూరు యూనివర్సిటీకి 500 కోట్లకు పైగా విడుదల చేయాలని ప్రభుత్వ లా మరియు ఇంజనీరింగ్ కళాశాల లో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ ఉన్నటువంటి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ మరియు ఇతర సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు .లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల బలమైన అనుభవం ఉందని వారు తెలిపారు. 1992లో నిదురుపల్లి జనార్దన్ రెడ్డి ప్రభుత్వం కూల్చింది విద్యార్థులే ఆ దుస్థితి మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావద్దని తెలిపారు. ఈ యొక్క ఫీజు దీక్ష కు వివిధ ప్రజాసంఘాల నాయకులు. సిఐటియు జిల్లా కార్యదర్శి కురుమూర్తి, మరియు ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, గ్రాడ్యుయేషన్ రాష్ట్ర కార్యదర్శి భరత్,. పాల్గొని ఈ యొక్క ఫీజు దీక్ష కు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్, భరత్, జిల్లా ఉపాధ్యక్షులు నందు, శ్రీనాథ్ ,నాయకులు రమేష్, హేమలత, జ్ఞాపిక ,నవ్య, అంజి ,ఈశ్వర్ ,మాణిక్యప్ప. తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఆర్థిక అభివృద్ధి సాధించాలి.

**హైదరాబాదులో రెస్టారెంట్ ను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత స్వశక్తితో ఆలోచించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ మహానగరం నిజాంపేట వసంత్ నగర్ కాలనీలో ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి “అరిటాకు కిచెన్” రెస్టారెంట్లు ప్రారంభించారు కృష్ణ, నవీన్, తిలక్ అనే యువకులు ఈ అరిటాకు కిచెన్ పేరుతో రెస్టారెంట్ ఏర్పాటు చేసుకున్నారని, నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు అన్నిపుచ్చుకుంటూనే ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో మణిగిల్ల తిరుపతిరెడ్డి, ఆర్యభవన్ శ్రీను, కొత్తకోట శేఖర్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757